నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న బ్రాంచ్ మేనేజర్ మహేందర్, ఎడిషన్ ఇన్‌చార్జి నరేంద్రాచారి, బ్యూరో ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, ఉద్యోగులు

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు

రామగిరి, జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్యగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు చీర పంకజ్‌యాదవ్, బొర్ర సుధాకర్, మాజీ ఆర్వో మాలె శరణ్యారెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు భోనగిరి దేవేందర్, నల్లగొండ, కనగల్, తిప్పర్తి మండలాల పార్టీ అధ్యక్షులు దేవ వెంకట్‌రెడ్డి, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, అయితగోని యాదయ్య, మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కరీం పాషా, కౌన్సిలర్లు, నాయకులు నారబోయిన భిక్షం, బొజ్జ వెంకన్న, బక్క పిచ్చయ్య, సింగం రామ్మోహన్, కంచనపల్లి రవీందర్‌రావు, మైనం శ్రీనివాస్, మారగోని గణేశ్, జమాల్ ఖాద్రి, కొండూరి సత్యనారాయణ, రావుల శ్రీనివాస్‌రెడ్డి, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఊట్కూరి సందీప్‌రెడ్డి, సింగం లక్ష్మి, మామిడి పద్మ, యాట జయద్రరెడ్డి, కొంద్ర పోలు స్వరూప, బొమ్మరబోయిన నాగార్జున, పెరిక యాదయ్య, దొడ్డి రమేశ్, బొజ్జ సైదులు, ఎన్న నర్సిరెడ్డి, దోటి అంజయ్య, పాలకూరి దశరథ, శ్యాంసుందర్, కంకణాల వెంకట్‌రెడ్డి, కందూరి ప్రవీణ్‌రెడ్డి, మోదుగు రాజవర్ధన్‌రెడ్డి, గంజి రాజేందర్, అన్వర్ పాషా, మెరుగు గోపి, రంజిత్, కందుల లక్ష్మయ్య, లతీఫ్, శంశొద్దీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నమస్తే తెలంగాణ కార్యాలయంలో..**

చర్లపల్లిలోని నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ తొవిటి మహేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎడిషన్ ఇన్‌చార్జి మడూరి నరేంద్రాచారి, బ్యూరో ఇన్‌చార్జి మర్రి మహేందర్‌రెడ్డి, ప్రొడక్షన్, స్టోర్స్ ఇన్‌చార్జీలు ప్రవీణ్‌కుమార్, కోటినారాయణ, హెచ్ఆర్ కిరణ్‌కుమార్, సబ్‌ఎడిటర్ ఎండీ ఆరిఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు గుర్తింపు

- ప్రశంసా పత్రాలు అందించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

రామగిరి, జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలందించిన వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ వారికి అవార్డులు అందించారు. జిల్లాలోని 59 శాఖల పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 261 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు.

కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న కలెక్టరేట్ ఏఓ మోతీలాల్

రిజిస్ట్రార్ కార్యాలయ టైపిస్ట్ ఖమ్రుద్దీన్

డాటాఎంట్రీ ఆపరేటర్ శంకర్

జి. శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ ఇరిగేషన్, ఏఎమ్మార్పీ

జిల్లా వైద్యశాఖ అధికారి పి. శ్రీనివాస్

ప్రశంసాపత్రం అందుకుంటున్న నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి

ప్రశంసాపత్రం అందుకుంటున్న సీఆర్‌పీ బొడ్డుపల్లి కరుణ

ప్రశంసాపత్రం అందుకుంటున్న ప్రొగ్రాం ఆఫీసర్ భిక్షమాచారి

అవార్డు అందుకుంటున్న వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి

## నెల్లికంటి సత్యానికి దూదిమెట్ల బాలరాజు పరామర్శ



పార్వతమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దూదిమెట్ల బాలరాజుయాదవ్

మునుగోడు, జనవరి 26 : సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాతృమూర్తి నెల్లికంటి పార్వతమ్మ ఇటీవల మృతి చెందారు. గొర్రెల మేకల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ ఆదివారం మండంలోని ఎలగలగూడెం వెళ్లి పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కర్నాటిస్వామియాదవ్, కుండే వెంకటేశ్, మాజీ సర్పంచ్ సురిగి చలపతి, మాజీ ఎంపీటీసీ ఈద శరత్‌బాబు, తీర్పారి వెంకటేశ్వర్లు, పాలకూరి నరసింహగౌడ్, ఈదుల కంటి కైలాశ్‌గౌడ్, కర్నాటి రాంబాబుయాదవ్, శంకర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు.
జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

CHANGE OF NAME
I BANAVATH SAIDAMMA, W/o. SAIDA, R/o. Village Kalvapally Thanda, Miryalaguda Mandal, Nalgonda District here by state that my LIC Policy No.603736393 Records was Recorded as Banavath Saidamma, My actual & Correct Name is BANOTHU DORJI (as per my Aadhar card & Bank Account) Hence both Names are one and same.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635 |
| హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638 |
| మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | తొలుపులే: 9182777638 |


# వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

నీలగిరి/రామగిరి, జనవరి 26: జిల్లా వ్యాప్తంగా ఆదివారం 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ సంఘాల కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లాలోని వివిధ విద్యాసంస్థల చిన్నారులు చేసిన సాంస్కృతిక, సంప్రదాయ నృత్యాలు అలరించాయి. విద్యార్థులను కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

మిర్యాలగూడ : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

దేవరకొండ : మండల పరిషత్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్, అధికారులు

మిర్యాలగూడ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

కొండమల్లేపల్లి : జాతీయ జెండా ఎగురవేస్తున్న తానీల్దార్ అన్వర్ హుస్సేన్, అధికారులు

డిండిలో జాతీయజెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న తానీల్దార్ ఆంజనేయులు

మిర్యాలగూడ టౌన్ : రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న వాసవీక్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ సభ్యులు



రామగిరి : నల్లగొండలోని జడ్పీ కార్యాలయంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

మిర్యాలగూడ రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ శేషగిరి శర్మ

వేములపల్లి : జాతీయ పతాకాన్ని ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న తానీల్దార్ పుష్పలత, ఉద్యోగులు

చండూరు : జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ శ్రీదేవి

నల్లగొండ : జాతీయ పతాకంతో చిన్నారి

మర్రిగూడ : రెవెన్యూ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తానీల్దార్ తారకారామన్

మునుగోడు : జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న తానీల్దార్ నరేందర్

కట్టంగూర్ : జెండాకు వందనం చేస్తున్న తానీల్దార్ ప్రసాద్, అధికారులు, విద్యార్థులు

నార్కట్‌పల్లి : జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తానీల్దార్ వెంకటేశ్వర్లు, పాల్గొన్న అధికారులు, నాయకులు

శాలిగౌరారం : జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న తానీల్దార్ యాదగిరి, ఉద్యోగులు

కేతేపల్లిలో : తానీల్దారు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తానీల్దార్ మధుసూదన్‌రెడ్డి

రామగిరి : నీలగిరి డిగ్రీ,పీజీ కళాశాలలో జెండా ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి

రామగిరి : ఎంజీయూలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అల్వాల రవి

నల్లగొండ సిటీ : కనగల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న తానీల్దార్ పద్మ

నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

గుర్రంపోడ్ : జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న తానీల్దార్ మహ్మద్ ఫరీదొద్దీన్

నందికొండ మున్సిపాలిటీలో జెండాను ఎగరవేస్తున్న కమిషనర్ శ్రీనివాస్, చైర్‌పర్సన్ అన్నపూర్ణ

నందికొండ : బుద్ధవనంలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఓఎస్‌డీ సుధాన్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది

త్రిపురారం : మండల పరిషత్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేస్తున్న ఎంపీడీఓ విజయకుమారి

నీలగిరి : మున్సిపాలిటీలో జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, కౌన్సిలర్లు

రామగిరి : నల్లగొండ క్లాక్‌టవర్ సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

నీలగిరి : టీఎన్‌జీఓ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

నీలగిరి : 12 బెటాలియన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కమాండెంట్ వీరయ్య, అధికారులు

నల్లగొండలోని సీసీఐ కార్యాలయంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న నాయకులు

నల్లగొండ ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ

తిరుమలగిరి సాగర్ : తానీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తానీల్దార్ అనిల్

## రైతు మహాధర్నాను జయప్రదం చేయాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న దేప వెంకట్‌రెడ్డి

నల్లగొండ రూరల్, జనవరి 26: ఈ నెల 28న జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో నిర్వహించనున్న రైతు మహాధర్నాకు రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నల్లగొండ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వకుండా, పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందన్నారు. ఇందిమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి పథకాల కోసం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలనే ఎంపిక చేస్తున్నదని ఆరోపించారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బడుపుల శంకర్, నాయకులు పాలకూరి దరశథ, గాదరి సైదులు పాల్గొన్నారు.

**రైతులు తరలి రావాలి :వెంకన్నగౌడ్**

శాలిగౌరారం : ఈ నెల 28న జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన రైతు మహాధర్నాకు రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. సమావేశంలో చాడ హతీశ్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుజలాల్ శేఖర్‌బాబు, జెర్రిపోతుల చంద్రమౌళిగౌడ్, పాక యాదయ్య, యామగాని వెంకన్న, మామిడి రమేశ్, అంకర్ల పున్నమినాగులు, మాగి రవి, మహేశ్వరం వెంకన్న, నిమ్మల సురేశ్, వెంకన్న, శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ శాలిగౌరారం అధ్యక్షుడు వెంకన్నగౌడ్

## రైతు మహా ధర్నాకు భారీగా తరలిరండి

- ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ/హాలియా, జనవరి 26: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ ఈ నెల 28న నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద నిర్వహించే రైతు మహా ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో పిలుపునిచ్చారు. మహా ధర్నాకు బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రానున్నందున బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విద్యార్థి నాయకులు,

మహిళలు, రైతులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పెద్దపూర, జనవరి 26: మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో 2008- 09 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు. తమకు చదువు చెప్పిన గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయుడు కూన్ రెడ్డి రాంరెడ్డి, ఉపాధ్యాయులు గుంటుక రామాంజిరెడ్డి, ఇరుమాది శ్రీనివాస్‌రెడ్డి, కర్నాటి మునిరెడ్డి, మూల శేఖర్‌రెడ్డి, కర్నాటి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాపిరెడ్డి, మోహన్‌రెడ్డి, నరేందర్, శంకరాచార్యులు, పూర్వ విద్యార్థులు రాజు, మునిలాల్, లక్ష్మణ్, అఖిలేశ్, శోభన్‌బాబు, రవీందర్‌రెడ్డి, శివకృష్ణ, వినోద్‌నాయక్ పాల్గొన్నారు.

## బొలేరో ఢీకొని వ్యక్తి మృతి

దామరచర్ల, జనవరి 26: బొలేరో వాహనం ఢీకొని మండల కేంద్రానికి చెందిన వీర్ల కోటయ్య(55) మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. కోటయ్య మండల కేంద్రంలోని వీర్లపాలెం యాదాద్రి పవర్ ప్లాంటుకు వెళ్లే రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా బొలేరో వాహనం ఢీకొట్టింది. దాంతో తీవ్రంగా గాయపడ్డ కోటయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడైన వీర్ల రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలిపారు.

## 90 కిలోల నల్లబెల్లం స్వాధీనం

మర్రిగూడ, జనవరి 26 : మండలంలోని అజిలాపురంలో అక్రమంగా నల్లబెల్లం సరఫరా చేస్తున్న మెగావత్ కిరణ్ కుమార్‌ను ఆదివారం ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కిరణ్ తన ఆల్టో కారులో 90 కేజీల నల్లబెల్లం, 5 కేజీల ఆలమ్, 3 లీటర్ల నాటుసారా తరలిస్తుండగా పట్టుకొని బెల్లం, సారాను స్వాధీనం చేసుకొని కారును సీజ్ చేసినట్లు సీఐ సైదులు తెలిపారు. అతడిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్ఐ సతీశ్, సిబ్బంది ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీల పట్టివేత

కట్టంగూర్, జనవరి 26 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు లారీలను ఆదివారం మండల కేంద్రంలో మైనింగ్, విజిలెన్స్, రవాణా, వాణిజ్యశాఖల అధికారులు పట్టుకున్నారు. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు అధిక లోడ్‌తో ఇసుకన తరలిస్తున్న ఆరు లారీలను అధికారులు కట్టంగూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై పట్టుకున్నారు. అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి లారీలను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.